త్వరలో టిడ్కో గృహాలు పంపిణీ

ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

తెనాలి: పూలే కాలనీలోని టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు తీపి కబురు చెప్పారు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్. అసంపూర్తిగా ఉన్న టిడ్కో గృహాలను త్వరలోనే పూర్తిచేసి, లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని అయన వెల్లడించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు 300 చదరపు గజాల ఇంటిని రూపాయికే లబ్ధిదారునికి రిజిస్ట్రేషను చేస్తామన్నారు. కొత్త పేటలోని తూనుగుంట్ల రాఘవేంద్రరావు, సోదరుల సువన రెసిడెన్సీ వద్ద పట్టణంలోని వ్యాపారులు, ఆర్యవైశ్య సోదరులతో ఆదివారం ఉదయం ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైనవారికి అందుతున్నదీ లేనిదీ తెలుసుకున్నారు. కొత్తపేటలో, చినరావూరు వద్ద స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటుచేయాలని కొందరు కోరారు. ఈ అంశంపై స్థానిక కౌన్సిలరు, మున్సిపల్ వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్‌తో చర్చించి, తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. మెయిన్‌రోడ్డులో తోపుడు బండ్ల రద్దీ సమస్యను కొందరు ప్రస్తావించారు. కరోనా కారణంగా చిరు వ్యాపారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఎమ్మెల్యే వారికి గుర్తుచేశారు. నిదానంగా సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, తూనుగుంట్ల రాఘవేంద్రరావు, సోదరు లు, నాళం రజనీకుమార్, కొల్లా గురునాథగుప్తా, పోతావఝుల పురుషోత్తమ శర్మ, పలువురు ఆర్యవైశ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

ఘనంగా గంగానమ్మ తల్లి కొలుపులు



తూములూరు(కొల్లిపర): తూములూరు గ్రామంలోని గంగానమ్మ తల్లి దేవస్థానంలో ఆదివారం ఘనంగా కొలుపులు నిర్వహించారు. మహిళలు పసుపు, కుంకుమ, చీర, గాజులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పొంగళ్లు పొంగించి, మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అమ్మవారికి చీర, పసుపు, కుంకుమ సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈమని హరికోటిరెడ్డి, మర్రెడ్డి బ్రహ్మారెడ్డి, ఉయ్యూరు ఉమామహేశ్వరరెడ్డి, ఈద హర్షవర్ధన్‌రెడ్డి, బొమ్మ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

విధుల్లో చేరిన ఉపాధ్యాయులు



తెనాలిటౌన్: కఠెవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీపై వచ్చిన పలువురు ఉపాధ్యాయులు ఆదివారం విధుల్లో చేరారు. ఇటీవల జరిగిన బదిలీల్లో పెదకొండూరు హైస్కూల్ హెచ్ఎం టి.శ్రీధర్ కఠెవరం పాఠశాలకు హెచ్ఎంగా వచ్చారు. అలాగే బదిలీపై వచ్చిన తెలుగు ఉపాధ్యాయిని డి.నాగవేణి, ఇంగ్లీషు, గణిత, వ్యాయామ ఉపాధ్యాయులు కె.రమేష్‌బాబు, కుమార్, గుంటూరు శైలజ విధుల్లో చేరినట్లు హెచ్ఎం శ్రీధర్ తెలిపారు. గ్రామస్తుల సహకారంతో పాఠశాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. కొలకలూరు జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఎస్.శోభాదేవి దుగ్గిరాల బాలికల ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు.

మజ్జిగ పంపిణీ



తెనాలిటౌన్: మారీసుపేటలోని అప్పలస్వామి ఆలయంవద్ద ఆదివారం పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. శ్రీ ఆంజనేయం ధ్యాన యోగ మండలి వ్యవస్థాపకుడు కిషోర్ గురూజీ ఆదేశాల మేరకు సభ్యురాలు కోమల మాతాజీ ఈ కార్యక్రమం చేపట్టారు. దేవస్థానం ట్రస్టీ నారాయణ, తాడికొండ శ్రీనివాసరావు, ముంతా శ్రీనివాసరావు, నాగరాజు, శివరామిరెడ్డి, కడిదం కోటేశ్వరరావు, రాంబాబు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ అపర కర్మశాల ప్రారంభం

తెనాలి: పట్టణంలోని రజక పేటలో నూతనంగా నిర్మించిన చాకలి ఐలమ్మ అపర కర్మశాల ప్రారంభోత్సవం ఆదివారం జరిగింది. మునిపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణ ప్రముఖులు అక్కల శ్రీరామ్ ప్రారంభించారు. కల్లెపల్లి ఆంజనేయులు, కాకర్ల అశోక్‌బాబు, మంగళగిరి–తాడేపల్లి మున్సిపాలిటీ అసిస్టెంట్ కమిషనర్ వల్లూరి లక్ష్మీపతిరావు, పోతార్లంక శివ నాగమల్లేశ్వరరావు, నెప్పల్లి రాంబాబు, బేతపూడి హిమాచలరావు, నిడుబ్రోలు సుబ్రహ్మణ్యం, కొత్తపల్లి కోటేశ్వరరావు, ఈపినగళ్ల శంకర్, చాట్రగడ్డ ఆంజనేయులు, ఉప్పలపాటి సాయికృష్ణ, రజకవర్గానికి చెందిన పెద్దలు, బేతపూడి సాంబశివరావు పాల్గొన్నారు.


కర్మశాలను ప్రారంభిస్తున్న అక్కల శ్రీరామ్

ప్రాచీన చిత్రకళలపై ముగిసిన వేసవి శిక్షణ

తెనాలి: భారతీయ సంప్రదాయ చిత్ర కళాకారిణి వేజండ్ల నవ్య నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం ఆదివారంతో ముగిసింది. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు, పాల్గొన్న వారికి సర్టిఫికెట్లను ఈట మల్లీశ్వరి ప్రదానం చేశారు. శ్రీలక్ష్మీ కూచిపూడి నృత్య కళానికేతన్ వెంకటలక్ష్మి సహకారంతో వేజండ్ల వెంకట సుబ్బారావు స్మారక ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో విద్యార్థులకు ప్రాచీన చిత్రకళలు వర్లీ, మండాల, మధుబని, జింటాంగిల్, డూడుల్ కళలపై అవగాహన కల్పించారు. ముగింపు సభలో పర్యవేక్షకుడు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వేజళ్ల ఉమామహేశ్వర్, ఓంకార్ గ్రాఫిక్స్ ప్రసాద్, భీమవరపు శివరామకృష్ణ, షేక్ అబ్దుల్ హకీంజాని పాల్గొన్నారు.


శిక్షణ పొందిన విద్యార్థులతో నిర్వాహకులు

వీనుల విందుగా ప్రవచనాలు

కర్లపాలెం: బుద్ధాం గ్రామంలో శ్రీమద్ రామాయణ జ్ఞాన యజ్ఞం వైభవంగా నిర్వహిస్తున్నారు. స్వామి చిన్మయానంద, శారదా ప్రియానంద మాతాజీ దివ్య అనుగ్రహంతో శీలానంద మాతాజీ సుందరకాండ ప్రవచనాలు, భజగోవిందం భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ నెల 18 వరకు ప్రవచనాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఆదివారం ఉదయం పూజ్య స్వామిని శీలానంద భక్తులనుద్దేశించి అనుగ్రహణ భాషణ చేశారు.



రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటో సీజ్

తాడేపల్లిరూరల్: రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటోను ఆదివారం సీజ్ చేశారు. టాటా ఎస్ ఆటోలో 105 బస్తాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. డ్రైవర్ జోజి బాబుపై కేసు నమోదు చేశారు.

ముగిసిన వేసవి శిక్షణ శిబిరాలు

తెనాలిటౌన్: కొలకలూరు శాఖ గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరం ఆదివారంతో ముగిసింది. శిక్షణలో భాగంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయాధికారిణి కడియాల సుజాత తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథి హైస్కూల్ హెచ్ఎం ఎ.శోభాదేవి బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థులకు గ్రంథాలయాల ఆవశ్యకత గురించి వివరించారు. కార్యక్రమంలో విశ్రాంత తెలుగు అధ్యాపకుడు శివరామమూర్తి, సచివాలయ ఉద్యోగి సాయి నిఖిల్ పాల్గొన్నారు. నంది వెలుగు శాఖ గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో విశ్రాంత ఉద్యో గులు భార్గవ, వెంకటేశ్వరావు, పద్మరాజు స్కూల్ హెచ్ఎం ఇవా వెంకయ్య, గ్రంథాలయాధికారిణి మాధవి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

కొల్లిపరలో వేడుకలు

వల్లభాపురం(కొల్లిపర): మండలంలోని వల్లభాపురం, మున్నంగి, కొల్లిపర, తూములూరు గ్రామాల శాఖ గ్రంథాలయాల్లో 40 రోజుల పాటు నిర్వహించిన ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు ఆదివారంతో ముగిశాయి. ఆయా గ్రంథాలయాల్లో ఘనంగా ముగింపు కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ పోటీ ల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయ అధికారులను గ్రామస్తులు సత్కరించి, అభినందించారు. కార్యక్రమాల్లో వల్లభాపురం, కొల్లిప ర, మున్నంగి గ్రంథాలయాధికారులు జి.జ్యోతి, బి. సుబ్బారావు, బి.నాగసాంబ శివనాయక్, గ్రామ పెద్దలు ఆరిగ కోటిరెడ్డి, సర్పంచ్ నిర్మల, ఉప సర్పంచ్ అవుతు పోతిరెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన వేసవి శిబిరం

తెనాలిరూరల్: సంగం జాగర్లమూడి గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం ఆదివారంతో ముగిసింది. గ్రంథాలయాధికారి జమ్ముల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్రమంలో పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు జాగమోతు రామారావు, ఉపాధ్యాయుడు డి. విశ్వనాథన్ ముఖ్య అతిథులుగా వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఆవుల కృష్ణ, మందాల గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం

తెనాలి: స్థానిక నెహ్రూ రోడ్డులోని గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ఆదివారంతో ముగిసింది. గ్రంథాలయాధికారి కావూరి రమాదేవి అధ్యక్షతన జరిగిన ముగింపు సభలో విశ్రాంత గ్రంథాలయ పాలకుడు మొవ్వా సుబ్బారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా సైన్స్ అధికారి రాయపాటి శివనాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు బొల్లిముంత కృష్ణ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు షేక్ అహ్మద్ హుస్సేన్, బాల సాహితీ వేత్త షేక్ అబ్దుల్ హకీంజాని, గ్రంథాలయ సిబ్బంది లావణ్య సుధ, పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.


కొలకలూరు గ్రంథాలయంలో విద్యార్థులతో హెచ్ఎం శోభాదేవి


బహుమతులు అందజేస్తున్న సర్పంచ్ నిర్మల


విద్యార్థులతో అతిథులు